నమస్తే తెలంగాణ
సూర్యాపేట
I | నల్లగొండ, మంగళవారం 15 ఏప్రిల్ 2025 | SURYAPET

అంబేద్కర్ విధానాలకు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం

- రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

మోత్కూరులో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు, ఏప్రిల్14 : రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానికి తూట్లు పొడిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిశోర్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ రిజర్వేషన్ల ద్వారా ఎంతో మందికి చట్ట సభల్లో మాట్లాడే అవకాశం వచ్చిందన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని తెలుసుకొని ఉద్యమ పార్టీని స్థాపించి పార్లమెంటరీ పంథాలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. పది సంవత్సరాలు నిర్విరామంగా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని చెప్పారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని అటకెక్కించిందని, హైదరాబాద్‌లో 125ఫీట్ల ఎత్తులో నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి కనీసం గౌరవం కల్పించకుండా వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దుర్మార్గమైన పాలన ఎక్కడా లేదని, ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు ఈడ్చి కక్ష తీర్చుకుంటున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, కొణతం యాకూబ్‌రెడ్డి, నాయకులు రాంపాక నాగయ్య, సోంమల్లు, బయ్యని పిచ్చయ్య, గజ్జి మల్లేశ్, మర్రి అనిల్, తొట్ల స్వామి, శైలజ, ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని బాబా సాహెబ్ చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

కేసీఆర్ పాలనను కోరుకుంటున్న జనం

- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి
- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్14 : తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్రాన్ని సాధించి పదేండ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దామెరలో సోమవారం చౌటుప్పల్, నారాయణపురం మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామం నుంచి పట్టణం వరకు చేసిన అభివృద్ధి పనులతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. నాటి ఉద్యమం నాటి నుంచి బీఆర్ఎస్ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, చైతన్య పరచాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశంలో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్, మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

చలో వరంగల్.. వాల్ పెయింటింగ్

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో పెయింటింగ్ వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి, ఏప్రిల్14 : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతానికి నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం వాల్ పెయింటింగ్ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వాల్ పెయింటింగ్‌ను ప్రారంభించి స్వయంగా తాను బ్రష్ పట్టుకొని రంగులు వేసి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. ఆయన వెంట మాజీ మున్సిప్‌ల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేశ్, కందుల లక్ష్మయ్య, పల్లె రంజిత్, సురిగిరి సురేశ్ రెడ్డి,. పేర్ల ఆశోక్, రావుల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ నుంచి మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లోకి..

- గులాబీ కండువాలు కప్పుకొన్న మంగలితండావాసులు
- ఆహ్వానించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 14 : ఆత్మకూర్.ఎస్ మండలం మంగలితండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 150మంది ఆ పార్టీని వీడి మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లోకి చేరారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం అనంతరం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిలో లునావత్ నాగరాజు, అమ్రునాయక్, కోక్యానాయక్, బీమ్లా, లింగయ్య, పూలమ్మ, గణేశ్, నాగ, బుజ్జి, సువారి, సోర్ని, సోనా, జగ్రు, బిక్యా ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధనసింగ్, కందగట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, పోషణపెల్లి రాజశేఖర్, బాలాజీనాయక్ ఉన్నారు.



సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మంగలితండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చిత్రంలో మాజీ ఎంపీ బడుగుల

చరిత్రను తిరగరాయనున్న రజతోత్సవ సభ

నేడు అందరి నోటా కేసీఆర్ మాటే

- గులాబీ జెండానే తమ బలమంటున్న జనం
- 27న వరంగల్ సభకు లక్షలాదిగా తరలిరావాలి
- ఊళ్లకు ఊళ్లను కలుపుకొని రావాలి
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేట బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం

సూర్యాపేట, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : వరంగల్ జిల్లా వేదికగా జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రను తిరగరాయబోతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నేడు అన్ని రంగాల నోట కేసీఆర్ మాటే వినిపిస్తున్నదని, పదేండ్ల ఆయన పాలనలో అందిన ఫలాలనే అంతా గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ నిజమైన సైనికులుగా ఊళ్లకు ఊళ్లను కలుపుకొని ఈ నెల 27న రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ నేపథ్యంలో సూర్యాపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ఇంకా ప్రారంభించలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొదటి మడి కోయడానికి ముందే మొదలుపెట్టి చివరి గింజ వరకూ కొనుగోలు చేశామని గుర్తుచేశారు. నాడు కొనుగోలు కేంద్రాలకు లారీ రాకపోతే తనకు ఫోన్లు వచ్చేవని, ఇప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అలా ఫోన్లు చేసే వారు లేరు... ఎత్తేవారు లేరని పేర్కొన్నారు. అందుకే ప్రతి రైతుకూ కేసీఆర్ గుర్తుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క శాఖ కూడా సరిగ్గా పని చేయడం లేదని విమర్శించారు. పని చేసే శాఖ ఎదైనా ఉందంటే అది పోలీస్ శాఖనేనని ఎద్దేవా చేశారు. మరోవైపు ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం, రైతులు, నిరుద్యోగులు, యువతీయువకులపై అక్రమ కేసులు బనాయిస్తూ పోలీస్ శాఖనే కాంగ్రెస్‌ను బొంద పెట్టే పనిలో విజయవంతంగా పని చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాటిని కూడా కొనసాగించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు అర్థం చేసుకున్నారని, గులాబీ జెండానే తమబలమని తెలుసుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతు బిడ్డ కాబట్టి పంట వేసింది మొదలు అమ్ముకునే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేశారని, నేడు రైతుబిడ్డలమంటూ చెప్పుకొంటున్న మంత్రులు రైతు భూములను గుంజుకోవడం తప్ప మరోకటి చేయడం లేదని దుయ్యబట్టారు. వెనకటికి గ్రామాల్లో లత్కోర్ సాబ్ ఉండేవాడని, నేడు ఆయన లేని లోటును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీర్చిండని ప్రజలు గుర్తు చేసుకునే పరిస్థితికి రేవంత్‌రెడ్డి వచ్చాడని పేర్కొన్నారు. ప్రజలకు చెప్పే మాటలో అక్షరం తప్పున్నా కేసీఆర్‌కు కోపం వచ్చేదని, చేయగలిగిందే చెప్పాలి.. చెప్పింది చేయాలని చెప్పేవారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తీరుతో విసుగెత్తిన ప్రజలు ఇంకా మూడున్నరేండ్లు వీళ్లే ఉంటారా? వీళ్లను భరించాలా.. కేసీఆర్‌కు చెప్పి ఏదైనా చేయడంటూ తమతో చెబుతున్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతితో ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాన్ని ఆ ప్రజలే కూలగొట్టమంటున్నారంటే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి తిరుగుబాటు వచ్చిన రోజు పోలీసులు కాదు.. మిలటరీ వచ్చి అడ్డుపడ్డా ఏ ప్రభుత్వమూ మనుగడ సాగిందని లేదని హెచ్చరించారు. ప్రజా చైతన్యానికి తగ్గట్టు నాయకత్వం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టకిశోర్, మొరిశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

సర్వేల్ గురుకులం నా జీవితాన్ని మార్చేసింది

- టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

గురుకుల పాఠశాలలో విద్యార్థితో మాట్లాడుతున్న బుర్రా వెంకటేశం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్14 : సర్వేల్ గురుకుల పాఠశాలలో చదువుకోవడం అదృష్టంగా భావిస్తానని, ఈ గురుకుల పాఠశాల నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సర్వేల్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి బుర్రా వెంకటేశం అన్నారు. కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్, పాల్వాయి రజని, రామ్మోహన్ రావుతో కలిసి సోమవారం ఆయన గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ చిన్ననాటి విషయలను గుర్తు చేసుకున్నారు. తరగతి గదులు తిరిగి విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 1983-1984 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేశానని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగాలని సూచించారు. అనంతరం బుర్రా వెంకటేశం రచించిన 'అమ్మ చేసిన బొమ్మ' అనే పాటపై విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆ తర్వాత ఆయన గురుకుల పాఠశాల నూతన భవనాలను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గురుకుల విద్యాలయల కార్యదర్శి రమణకుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీశ్ పాల్గొన్నారు.

రైతులకు అపార నష్టం

అకాల వర్షంతో రాలిన మామిడి, తడిసిన ధాన్యం

కోదాడ రూరల్ : గుడిబండలో నేలవాలిన వరిపంట

ఆత్మకూర్.ఎస్ : రాలిన మామిడి కాయలు

తిరుమలగిరి/నకిరేకల్/శాలిగౌరారం/కోదాడ రూరల్/అనంతగిరి/ఆత్మకూర్.ఎస్/ ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 14 : వడగండ్ల వాన రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఉమ్మడి జిల్లాలో కోతకొచ్చిన వరి పొలాలు దెబ్బతిన్నాయి. కలాల్లో ఆరబోసిన ధాన్యం తడిసింది. మామిడి, నిమ్మ కాయలు నేలరాలాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో తీవ్ర నష్టం కలిగింది. అనంతగిరి మండలం, కోదాడ మండలం కాపుగల్లు, తొగర్రాయిలో వరితో పాటు మామిడి పంటలు దెబ్బతిన్నాయి. తిరుమలగిరి మండలంలో వర్షానికి 20 ఎకరాలకుపైగా చేతికొచ్చిన వరి పొలంలోనే రాలిపోయింది. నకిరేకల్ మండలంలో 150 మంది రైతులకు చెందిన 570 ఎకరాల్లో నిమ్మతోట ధ్వంసమైంది. చెట్లు కూలిపోయి, కాయలు రాలి నష్టం జరిగిందని నకిరేకల్ ఉద్యానవశాఖ అధికారి ప్రవీణ్ తెలిపారు. శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం, వల్లాల, ఆకారం గ్రామాల్లో నిమ్మతోపాటు బత్తాయి తోటలు దెబ్బతిన్నాయి. ఆత్మకూర్.ఎస్ మండల కేంద్రంతోపాటు బోరింగ్‌తండా, పాతర్లపహాడ్, ఇస్తాలాపురంలో పొలంలోనే వరి ధాన్యం, మామిడి కాయలు రాలిపోయాయి. మోటకొండూరు మండలంలోని తేర్యాల, ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్, రేగులకుంట, చిన్నగూడెం గ్రామాల్లోనూ పంటలు దెబ్బతిన్నాయి.

వరంగల్ సభకు దండుగా కదులుదాం

- బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతానికి బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో పాదయాత్ర
- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో రాయగిరి నుంచి యాదగిరి గుట్ట వరకు సాగిన నడక
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల, బీఆర్ఎస్ నేతలు కంచర్ల, గొంగిడి, దూదిమెట్ల హాజరు
- వందలాదిగా పాల్గొన్న విద్యార్థి, యువజన నాయకులు
- మార్మోగిన జై కేసీఆర్, జై బీఆర్ఎస్ నినాదాలు

యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్దకు పాదయాత్ర చేరుకున్న సందర్భంగా పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, దూదిమెట్ల బాలరాజు యాదవ్

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14 : ఈ నెల 27 వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభకు ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు దండుగా కదిలిరావాలని, ఈ సభ చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా మహాసభకు తరలివచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో సోమవారం రాయగిరి నుంచి యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్దకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజతోత్సవ మహాసభకు ప్రతి ఊరు నుంచి తరలిరావాలని కోరారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రైతులు, మహిళలు, వృద్ధులు వివిధ రంగాల వారు సంతోషంగా జీవనం సాగించారని చెప్పారు. రైతు బంధు, ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, గురుకులాల ఏర్పాటు, దళిత బంధు వంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రావడంతో పంటలు పుష్కలంగా పండాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైతులు, ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు 16 నెలల్లో కేవలం 6 వేల ఉద్యోగాలిచ్చి 57 వేలు భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నదని, బీఆర్ఎస్ హయాంలో జారీ చేసిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చిందని విమర్శించారు. గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని, 33 శాతం రిజర్వేషన్ పేరిట కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నదని మండిపడ్డారు.

6 కిలోమీటర్లు పాదయాత్రగా..

బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర విజయవంతమైంది. రాయగిరి నుంచి యాదగిరి గుట్ట వరకు 6 కిలో మీటర్ల పాదయాత్రలో సుమారు 1000 మంది విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, ఒగ్గు డోళ్లు, పటాకుల పేలుళ్ల నడుమ ఎండ వేడిమిని సైతం లేకుండా పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్, గొంగిడి మహేందర్‌రెడ్డి, గొర్రెలు మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి పాల్గొని విద్యార్థులకు మద్దుతుగా వారి వెంట నడిచారు. గులాబీ జెండాలు చేతపట్టి జై కేసీఆర్.. జై జై బీఆర్ఎస్ అంటూ యువత నినాదాలతో మార్మోగించారు. పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గుట్ట వైకుంఠద్వారం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదగిరి గుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచులు కసావు శ్రీనివాస్‌గౌడ్, తోటకూరి బీరయ్య, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్లు దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, ఒగ్గు శివకుమార్, ఆలేరు నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్ ర్యాకల రమేశ్, ఉపాధ్యక్షుడు రాసాల ఐలేశ్ యాదవ్, సెక్రటరీ జనరల్ మిట్ట అరుణ్, తుపాకుల సాయి, సూదగాని శ్రీకాంత్, రాజేశ్, రఘువరన్, ఒగ్గు నవీన్, ఒగ్గు మల్లేశ్, గ్యాదపాక క్రాంతి, యాదగిరి గుట్ట మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎండీ అజ్జు, రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోశ్‌గౌడ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు భగత్ సింగ్, మోత్కుపల్లి నవీన్, బొమ్మలరామారం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు బాల్ సింగ్, ఆలేరు మండల అధ్యక్షుడు భానుచందర్, బండ జహంగీర్, గుండాల మండల అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, మహదేవ్, బీఆర్ఎస్ భువనగిరి మండలాధ్యక్షుడు జనగాం పాండు, కుతాడి సురేశ్, భువనగిరి మండల యువజన విభాగం అధ్యక్షుడు నాగేంద్ర బాబు, అంకర్ల మురళి, మట్ట ధనంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి హమాలీలు, డ్రైవర్ల సమ్మె

కోదాడ రూరల్, ఏప్రిల్ 14: రెండు సంవత్సరాలకు ఒకసారి చేసుకునే అగ్రిమెంట్ గతేడాది డిసెంబర్ 15 నాటికి పూర్తయినా డ్రైవర్లు, హమాలీలతో నూతన అగ్రిమెంట్ చేసుకునేందుకు కోదాడలోని పార్‌బాయిల్డ్ మిల్లుల యాజమాన్యాలు కాలయాపన చేస్తుండడంతో ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. కోదాడలోని ఆ సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కే.లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, రాఘువులు, బాబు, సైదా, కోటేశ్వరరావు, రాంబాబు, శ్రీనివాస్, నాగులు, సుధాకర్, ఎస్‌కే.మీరా పాల్గొన్నారు.